కథ

# ముచ్చట్లు

పి.వి.బి. శ్రీరామమూర్తి



"ఉరేఁ, రంగా! 'తా దూరడానికి సందు లేదూ, మెడకో డోలు' అన్నట్టు, మనం ఉండానికే జాగా లేకపోతే, మన పీకలమీదికీ కుక్క పిల్ల కూడా ఎందుకురా బాబూ!" రాముడమ్మ ఆ మాటనటం అప్పటికి పదోసారో, పన్నెండోసారో అయి ఉంటుంది.

రెండు రోజుల క్రితం రంగబాబు కుక్కపిల్లను తెచ్చినప్పుడు మనవరాలు పద్మా, మనవడు కన్నా ఒకటే సందడి. అప్పుడే పెదవి విరిచింది రాముడమ్మ. చూట్టానికి కుక్కపిల్ల ముద్దుగా, బొద్దుగా ఉంది. సింహం పిల్లలా జూలుతో అందంగా ఉంది.

"అబ్బ! ఎంత బాగుందో, నాన్నగారూ! మనకేనా?" అంది పద్మ.

"మనింటికి తెచ్చిన కుక్కపిల్ల మనక్కాపోతే ఇంకెవరికే జడ్డీ!" అన్నాడు కన్న.

"ఒరే, జడ్డీ, గుడ్డీ అంటే ఊరుకోను. మాటలు తిన్నగా రానీ!" పద్మ ఉరికింది అన్నమీదికి.

"నువ్వాడిన మాట జడ్డిగా ఉండబట్టే అలా అన్నాను. నోర్మూసుకోనుండు!" అన్నాడు కన్న.

"కన్నా! ఎందుకురా, చీటికీ మాటికీ కుక్కల్లా కాటాడుకుంటారు? పెద్దాళ్లవుతున్నకొద్దీ బుద్ధి లేకుండా పోతోంది!" కసురుకుంది భార్య. రంగనాథం కుక్కపిల్లను తెచ్చాడే కానీ, భయపడుతూనే ఉన్నాడు భార్య ఏమంటుందోనని. కానీ, ఆమె కుక్కపిల్లనసలు పట్టించుకోనేలేదు. కానీ ఆమె ఆ రాత్రీ ముభావంగానే ఉంది. ఆ మర్నాడూ ముభావంగానే ఉంది. మబ్బు పట్టిన ఆకాశంలా ఉన్న భార్య ధోరణి చూస్తే ఇవాళో, రేపో తుఫాను బీభత్సం తప్పదేమో నన్న భయం మాత్రం రంగనాథానికి లేకపోలేదు.

పిల్లలు మాత్రం తెగ మురిసిపోతున్నారు.

కన్నాగాడు, పద్మ దాన్ని ఒళ్లో పెట్టేసుకుని ముద్దులాడేస్తున్నారు. బొక్కి స్టీలు గిన్నెలో గోరువెచ్చని పాలు పోసి దానిముందుంచితే అది గడగడా తాగేసింది.

అదింకా ఆకలిగా చూస్తోంటే, "అమ్మా! దానికింకా ఆకలి తీరినట్లు లేదే? మరి కొంచెం పాలు పొయ్యవే!" అన్నాడు కన్న.

"ఇప్పటికే పాలవాడిక ఎక్కువయిపోతోందని మీ నాన్న తెగ సణుగుతున్నారు. దానికో అర్ధశేరు ఎక్కువ తీసుకోమని. 'సవాశేరులో బోడి పరాచికాలన్నట్లు' ఈ శేరు పాలల్లోనూ కాఫీ టీలకూ, మజ్జిగలకూ, కుక్కలకి నక్కలకీ అంటే సర్దటం నా వల్ల కాదు. అయినా, నిన్నట్నుంచీ చూస్తున్నాను. మీకా కుక్కపిల్లతో ఆట తప్పితే చదువూ, సంధ్యా లేదా మరి?" మర్మగర్భంగా భార్య సంధించిన వాగ్బాణాలు రంగనాథం గుండెల్లో మెత్తగా గుచ్చుకుంటున్నాయి.

"అయినా, రంగా! నీ కిదేం సరదారా, దాన్ని మనం భరాయించగలమట్రా? అదెన్ని పాలు తాగుతుందో తెలుసా? దీన్నెంతక్కొన్నావసలూ?" అంది తల్లి.

"అమ్మా! నా బతుక్కి దీన్ని కొనడం కూడానా? ఓ స్నేహితుడి ఇంట్లో పుట్టింది. బాగుందీ అని మాట వరసకంటే తీసుకుపొమ్మన్నాడు. ముచ్చటేసింది. కాదన్లేకపోయాను!" అన్నాడు.

రంగనాథానికి చిన్నప్పట్నుంచీ కుక్కపిల్లలంటే ఎంతో సరదా. చిన్నతనంలో వీధిలో ఏ కుక్కయినా పిల్లలు పెడితే, అందులో నలుపూ, తెలుపూ మచ్చలతో ఉన్న కుక్కపిల్ల ఉంటే తెచ్చేసేవాడు. దానికి ఇరవై ఒక్క గోళ్ళుంటే జాతి కుక్కవుతుందని మిత్రులంటే, ఓసారి కష్టపడి సంపాయించాడు. తీరా తెచ్చి, దానికి పాలు పోసేసరికి దాని తల్లి వచ్చి మీద విరుచుకుపడింది. సంగతి తెలిసిన తండ్రి ఇకపై పిచ్చి వేషాలేస్తే నడ్డి విరిచేస్తానన్నాడు. బిక్కుబిక్కుమంటూ మూలన ఒదిగి ఉండిపోయాడు. తండ్రి కుక్క పిల్లను తోడు విప్పి వదిలేస్తే విలవిల్లాడిపోయాడు.

ఆ సరదా మరి తీరలేదు. అందుకే కుక్కపిల్ల సరదా అతనిలో అలా ఉండిపోయింది. అదే రాత్రి భార్య చెవిలో చెప్పాడు. ఆవిడ ఆలోచించింది. సాధారణంగా అతడెప్పుడూ ఏ కోరికా బయటపెట్టడు. ఒక్కోసారి తనే అనుకుంటుంది 'ఈ మనిషికి మనసుందా? కోరికలుండవా?' అని. అందుకే ఆమె తన అంతరంగంలో చెలరేగే కోరికలనూ అతన్ని చూసి చల్లార్చేస్తూంటుంది.

భర్త అంతగా మనసు పడినప్పుడు కాదనటం ఇష్టం లేక, "సరేలెండి!" అని మాత్రం నోరు జారక మౌనంగా ఊరుకుంది.

తల్లి మాత్రం సణుగుతూనే ఉంది.

రాముడమ్మ సాయంకాలం అయ్యేసరికి అన్ని పనులూ ముగించుకుని టీవీకి అడుగు దూరంలో వచ్చి కూర్చుంటుంది. వరసగా ఆ సీరియల్సన్నీ చూసేదాకా అక్కణ్ణుంచి కదలమన్నా కదలదు. ఇప్పుడామెకు టీవీ బల్లకు కట్టబడ్డ కుక్కపిల్లతో ఇబ్బందిగా ఉంది. మంచి ఘట్టంలో ఈ కుక్కపిల్ల కుంయ్... కుంయ్... అని అరవటం, ఒక్కోసారి ఒళ్లో కూర్చోవటం, చేతినో, కాళ్లనో నాకటంతో రాముడమ్మకు గొప్ప కోపంగా ఉంది. చికాగ్గానూ, అసహ్యంగానూ ఉంటోంది.

"దీనమ్మ కడుపు గాల! ఇదేవిట్రా, దరిద్రంగా ఒళ్లంతా ఎంగిలి మంగళం చేసేస్తోంది. ఒరే కన్నా, దీన్నిప్పి అవతలకు తీసుకుపో!" అంటే,

"నానమ్మా! ఎందుకే దాన్నల్లా ఆడిపోసుకుంటావు. అది నిన్నేం చేసిందే? ఇదిగో, మరోసారి దాన్నేమన్నా అన్నావంటే ఊరుకునేది లేదు!"కుక్క విషయంలో అన్నా, చెల్లెళ్లు గొంతు కలిపారు.

ఓ పదిరోజులు రాముడమ్మ గొణుగుతూనే ఉంది.

భార్యలో కోపం తగ్గి, కుక్కపిల్లమీద అభిమానం పెరగటం రంగనాథానికి ఆనందం కలిగించింది. భార్యే కుక్కపిల్లకి 'పింకీ' అని పేరు పెట్టింది. "ఏయ్, పింకీ! అక్కడ కూర్చో!", "ఏయ్, పింకీ! నీకు అల్లరెక్కువయిపోతోంది!", "ఇదిగో, ఆ గోని మీదకెళ్లి పడుకో!" అని కుక్కతో భార్య మాట్లాడుతుంటే రంగనాథం మురిసిపోయేవాడు.



"ఏమండీ! పింకీకి బిస్కట్లు పట్రండి. అన్నట్టు... దానికి వేరే సబ్బుంటుంది, పట్రండి!" అని చెప్తున్నప్పుడు 'హమ్మయ్య' అని సంబరపడిపోయాడు రంగనాథం.

ఫస్టొచ్చింది.

"ఏమండీ, పాలవాడు డబ్బులడుగుతున్నాడు. ఈ నెల ఆరొందలివ్వాలి."

"అదేమిటి?"

"పింకీ కోసం ఎక్స్ట్రా అవుతున్నాయి."

రంగనాథానికి గుండె దడుక్కుమంది.

"అన్నట్టు చెప్పటం మరిచాను. ఈ నెల దానికింజక్షన్ చేయించాలి. వెళ్లి చేయించండి. లేకపోతే అదెవర్నన్నా కరిస్తే చాలా చాలా చిరాకు!" అంది.

రంగనాథానికి చెమట్లు పోశాయి. తనో కిరాణా కొట్లో గుమాస్తా. అతనికొచ్చే రాబడి మహా అయితే సుమారు రెండు వేలు. తల్లి వంటలకెళ్లి వేణ్ణీళ్లకి చన్నీళ్లన్నట్లు కాణీ, పరకా తెస్తుంది. 'ఈ వయసులో నీవే వన్లోకి వెళ్లకన్నా, ఆమె వినదాయె!'

ఎలాగో కొడుకు డిగ్రీ, కూతురు ఇంటరూ చదువులు సాగుతున్నాయి. ఏమాటకామాటే చెప్పుకోవాలి, తను తెచ్చింది నెలకి రెండు వేలే అయినా, చాకచక్యంగా సంసారం నెట్టుకొస్తున్న గొప్పతనం భార్యదే. అక్కడికీ అప్పుడప్పుడూ తను చిరాకు పడుతూనే ఉంటాడు.

మూడు నెల్లయింది. పింకీ ఒళ్లు చేసింది. దానికి రోజూ ఉదయం నాలుగిడ్లీలు టిఫిను. ఇంకా కొంతమంది నెలకోసారైనా మాంసం పెట్టాలంటున్నారు. ఇంకా ఆ పని చెయ్యలేదు.

ఇవన్నీ చూస్తే పిల్లలకయ్యే ఖర్చుకంటే కుక్క పిల్ల ఖర్చే ఎక్కువలా కనిపిస్తోంది. పాలవాడికి డబ్బులివ్వలేదని మాట విసిరాడు. "ఇదిగో, నలితమ్మా! ఎంత పెట్టు కంత గాలే ఉండాలి. ఇంటిల్లిపాదికీ ముప్పావు శేరు పాలు సరిపెట్టేసేదానివి, నీ మెడకి కుక్కను తగిలించుకున్నావు. అది జాతి కుక్క. నువ్వేటి పోసించగలవు? అది జమీందారింట్ల ఉండవలసింది. నా మాటినీ, దాన్నెవులుకైనా అమ్మీ. ఎయ్యి రూపాయలొత్తాయి!" అన్నాడు.

## షారూఖ్ వర్సెస్ హృతిక్?

నిజానికైతే ఎలాంటి విభేదాలూ లేవుగానీ, మీడియా కల్పించుకుని ఆ ఇద్దరిమధ్యా పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా చేసిందని కొందరు ఆరోపిస్తున్నారు. 'ఫిర్ భీ దిల్ హై హిందుస్తానీ' చిత్రానికి పోటీగా 'కహో నా ప్యార్ హై' విడుదలై విజయఢంకా మోగించింది. ఆటు తరువాత షారూఖ్ చిత్రాలన్నీ ఫ్లాపయ్యాయి. హృతిక్ తెల్లారేసరికి నంబర్ వన్ హీరో అయిపోయాడు. దాదాపు ఏడాది తరువాత షారూఖ్‌ఖాన్‌కు 'మొహబ్బతేఁ' చిత్రంతో పోయినపేరు కాస్త తిరిగొచ్చింది. ఇంతలో హృతిక్ వద్దని తిరస్కరించిన హాలీవుడ్ చిత్రం ఒకదాన్ని షారూఖ్ అంగీకరించాడని తాజావార్త. షారూఖ్ అభిమానులకు ఓ శుభవార్త ఏమిటంటే, అతనిటీవల కొత్త వెబ్‌సైట్‌ను ప్రారంభించాడు. దాని పేరు 'ఎస్.ఆర్.కె.ఎస్.వరల్డ్ కామ్.' మరి ఎందరు షారూఖ్‌తో మాట్లాడదలిచారో చూసుకోండి!

ఎస్.

లలితమ్మకు ఆ మాటలు గుండెల్లో బాకుల్లా దిగాయి.

కళ్లంట నీళ్లొచ్చాయి. "ఇదిగో, నీ డబ్బులు రేపిస్తా. నువ్వు నాకేం సలహా ఇవ్వనక్కర్లేదు, వెళ్లు!" అని గద్దించింది.

ఆ సాయంకాలం రంగనాథం ఇంటికొచ్చేసరికి పింకీ ఆప్యాయంగా తోకాడిస్తూ చుట్టూ తిరిగి, ఒళ్లంతా నాకేసింది. పాలమనిషన్న మాటలు భర్తకు చెప్పింది. భర్త వాడిపోయిన తోటకూర కాడలా అయిపోయి

"నిజమేనే! ఇవాళ మా షావుకారేమన్నాడో తెలుసా? 'ఏమోయ్ రంగా, ఇంట్లో ఎన్ని కేజీలు బంగారం దాచిపెట్టావు? కుక్కపిల్లని పెంచుతున్నావట?!' అని దెప్పాడు! అని, తన కూతురెన్నాళ్లగానో ముచ్చట పడుతోందట. వెయ్యి రూపాయలిస్తా ఇచ్చేయమన్నాడు. ఇవ్వనన్నానని కోపంతో, డైరెక్టుగా తిట్టలేక, నిన్న పనిలోకి అరగంట ఆలస్యం అయిందని నోటికొచ్చినట్లు తిట్టాడు ఇవాళ! నిజమే, మనం దీన్ని పెంచలేం!" అన్నాడు విసుగ్గా, బాధగా.

"ఏమండీ, అలా అనకండీ! ఏదోలా పెంచుదాం. బుజ్జిముండ, దాన్ని ఒదిలి ఉండలేనండీ!" అని కళ్లనీళ్లు పెట్టింది భార్య.

రానురానూ కుక్కను పెంచటం తన తాహతుకు మించిన పనని, ఎవరో ఒకరు దాన్నిచ్చేయమనటం, పిల్లల క్రిందయ్యే ఖర్చుకంటే, పింకీ ఖర్చే అధికమైపోవటం రంగనాథానికి ప్రాణసంకటంగా ఉంది.

ఆ రోజు నిష్కర్షగా చెప్పేశాడు భార్యతో.

"ఏమేవ్! మరి నా కోపికలేదు. ఇంట్లో సంసారానికే డబ్బు లేనా, ఈ 'కుక్కముండకే' డబ్బులేనా? మా షావుకారు రెండు వేలిస్తానంటున్నాడు. ఇచ్చేస్తాను, కాదనకు!" అనటంతో బావురుమంది భార్య.

ఆ రాత్రి భార్య, పిల్లలు ఎవరూ నిద్రపోలేదు.

పింకీ లేని ఇంటిని ఊహించుకోలేకపోతున్నారు.

ఆ మర్నాడు యథాలాపంగా పింకీకి ఇడ్లీ పెట్టింది పద్మ. అది తినలేదు. "ఏయ్, పింకీ! ఏం, ఇడ్లీ తినవే!" అంది పద్మ. అది కదల్లేదు. కళ్లంట నీరు కారుస్తోంది. లలిత పాలు పోసింది. అది తాగలేదు. రాముడమ్మ బిస్కట్లు పెట్టింది. అది ముట్టుకోలేదు. కళ్లంట నీరు కారుస్తూనే ఉంది.

అందరూ బెంబేలెత్తిపోయారు. దానికేం జబ్బు చేసిందోనని. రాముడమ్మ మిరపకాయలు తెచ్చి దిష్టితీసింది. పింకీ లేవలేదు. కన్నీటిని ఆపలేదు.

రంగ పనిలోకెళ్లలేదు.

"అమ్మా! మనం అన్న మాటలు దీనికర్థం అయినట్లున్నాయే! నాన్న దీన్ని వాళ్ల షావుకారి కిచ్చేస్తానన్నప్పటినుంచీ ఇదేం ముట్టలేదు!" అన్నాడు కన్న.

రాముడమ్మ అంది "ఉరే, ఏదో ముచ్చటపడి తెచ్చావు. నన్ను పల్లెకెళ్లద్దనకు. నేను దానికోసం కష్టపడతాను. అంతేకానీ, ఎవరికీ ఇచ్చీకు!" అంది. ఆవిడకీ ఈమధ్య కుక్కమీద మమకారం పెరిగిపోయింది.

"నాన్నా! నేను కాలేజీకి నడిచి వెళ్తాను. ఆ డబ్బులు పింకీకింద ఖర్చు చేయండి!" అంది పద్మ.

"నేనూ రేపట్నుంచి ప్రైవేట్లు చెప్తాను. ఎంతో కొంత సంపాదిస్తాను. అంతేగానీ దాన్నెవరికీ ఇవ్వద్దు!" అన్నాడు కన్న.

లలిత మాత్రం 'పింకీ' హాయిగా తిరిగితే తిరుపతికి యాభై రూపాయలు పంపిస్తానని మొక్కుకుంది.

మధ్యాహ్నం అందరూ ఎండకి పడుకుని లేచేసరికి పింకీ పాలు తాగేసింది. ఇడ్లీ తినేసింది. రాముడమ్మ తెచ్చిన బిస్కెట్లు నమిలేసింది. అందర్నీ తెగ నాకేయటం మొదలెట్టింది.

"ఏమండీ! చూడండి, మనం దాన్నెవరికీ ఇవ్వమన్నామా? దాని కర్థమైపోయింది సుమండీ! ఎంచక్కా, లేచి తిరుగుతుందో చూడండి!" అంది లలిత కళ్లు చారడేసి చేసుకుంటూ.

"వెర్రిముండకి దిష్టి తగిలేసిందిరా! అందుకే అలా అయిపోయింది!" అంది రాముడమ్మ కుక్కపిల్లని నిమురుతూ.

పద్మ, కన్నాల ఆనందం చెప్పనే అక్కర్లేదు. డాన్సులు చేసేస్తున్నారు.

పింకీ లేచి తిరుగుతున్నందుకు రంగనాథానికీ ఆనందంగా ఉంది. అయితే, 'తాహతుకి మించిన సరదాలు, ముచ్చట్లు ఉండకూడదన్న'నిజం మాత్రం పింకీ వల్ల తెలుసుకోగలిగాడు.

మళ్లీ ఇలాంటి పొరపాటు ఇంకోటి చెయ్యకూడదనుకున్నాడు. ■

## నాగార్జునతో బెడిసిందా?

మొదట్లో సాజిద్‌నాడియాడ్‌వాలాతో నిశ్చితార్థం జరిగినా కూడా, దక్షిణాది హీరో నాగార్జునతో కలిసిన స్నేహంవల్ల 'తబ్బూ' అనే తబస్సుమ్ సాజిద్‌ను తిరస్కరించింది. నాగ్ భార్య అమలకూడా వారి స్నేహాన్ని అంగీకరించింది కనుక, సాజిద్‌కూడా అలాగే ప్రవర్తిస్తాడనుకుంది. కాని సాజిద్ అలా చేయలేదు. అటు తరువాత నాగ్‌తో బెడిసిందో ఏమో, మోడల్ మిలింద్‌సోమన్‌తో మరో ప్రేమాయణం ప్రారంభించింది-'ఘూత్' చిత్రం సందర్భంలో. సెట్లదగ్గరలోనూ, మేకప్‌రూములోనూ మిలిందే కనిపిస్తుండేవాట్ట తబ్బూతో. 'దిల్ పే మత్ లే యార్' చిత్రంలోనూ ఇలాగే జరుగుతుంటే ఆ చిత్రం హీరో మనోజ్‌బాజ్‌పాయి, తబ్బూతో ఈ విషయంలో దెబ్బలాడాట్టకూడా. పెళ్లిమాత్రం ఆడదట కానీ, ప్రేమసంబంధాలు కొనసాగించటానికైతే పరవాలేదని మిలింద్‌ను మేకప్‌రూముకే పరిమితం చేసుకుందట తబ్బూ. కొంతకాలంక్రితం ఎయిర్‌పోర్ట్ లాబీలో ఇద్దరినీ చాలా చనువుగా వుండటం జనం చూశారట. కెరీర్ బాగుండగా ఇల్లు చక్క బెట్టుకోకుండా, ఇదేమిటి తబ్బూ?

ఎస్.

